# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
13 మే 2024
సంపుటి : 01
సంచిక : 345
పేజీలు : 8
వెల రూ.5.00

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# నేడే పోలింగ్



- 17 లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీకి ఎన్నికలు
- లోక్‌సభ బరిలో 525 మంది, కంటోన్మెంట్ బరిలో 15 మంది
- రాష్ట్రంలో 3,32,32,318 మంది ఓటర్లు
- నిర్దేశిత సమయానికి క్యూలో ఉన్న వారికే ఓటేసేందుకు అనుమతి
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఈసీ పకడ్బందీ చర్యలు

తరంగాలు - హైదరాబాద్

లోక్‌సభ నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి నేడు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం రాత్రికల్లా ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకు పోలింగ్ అధికారులు(పీవో) మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఏజెంట్లనుంచి ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని -మిగతా 2 లో



## తడిసిన ధాన్యం కొనండి



- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

తరంగాలు హైదరాబాద్

అకాల వర్షాలకు తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. తడిసిన ధాన్యం గురించి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లో గాలి వాన, పిడుగులు, వడగళ్ల పడి పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే. దీనిపై ఆదివారంనాడాయన వివరాలు తెప్పించుకుని పరిశీలన చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలు ఉన్నందున జిల్లాల్లో కలెక్టర్లు, ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తగిన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో -మిగతా 2 లో


## ముస్లింలపై మళ్లీ మోడీ అక్కసు



- హద్దుమీరిన మత విద్వేషజాఢ్యం
- సిఎఎ అమల్జేసితీరుతామని వెల్లడి
- మోడీ బతికుండగా రద్దు చేయలేరంటూ సవాళ్లు
- మత రిజర్వేషన్లకు వ్యతిరేకమని పునరుద్ఘాటన
- ఫక్తు మతతత్వవాదిగా ప్రధాని ప్రచారం

తరంగాలు -కొల్‌కతా

మత విద్వేషజాఢ్యం హద్దులు మీరింది. సార్వత్రిక ఎన్నికలు మొదలైనప్పటి నుంచి ముస్లింలను లక్ష్యంగా చేసుకొని విద్వేష ఆజ్యం పోస్తున్న బిజెపి అధినేతలు నాలుగో దశ పోలింగ్ ముందు రోజు మరింత విషం వెళ్లగక్కారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్రక్‌పుర్, హూగ్లీ ప్రాంతాల్లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాలు ఫక్తు మతతత్వవాదిని తలపించాయి. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు -మిగతా 2 లో



## 10 గ్యారంటీలను ప్రకటించిన కేజ్రీవాల్

- నిరంతర విద్యుత్..ఢిల్లీకి పూర్తిస్తాయి రాష్ట్ర హోదా

తరంగాలు-న్యూఢిల్లీ

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ 'దేశానికి 10 గ్యారంటీలు'ను ఆదివారం ప్రకటించారు. నిరంతర విద్యుత్, ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా వంటి గ్యారంటీలు ఇందులో కీలకమైనవి. తనకు ప్రధానమంత్రి కావాలని లేదని, అయితే ఇండియా వేదిక ప్రభుత్వాన్ని ఏర్పాటవ్వగానే ఈ గ్యారంటీలు నెరవేరాలా -మిగతా 2 లో



## ఖర్గే హెలికాప్టర్‌లో ఇసి సోదాలు

- ప్రతిపక్షాల నేతలను టార్గెట్ చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరాలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హెలికాప్టర్‌ను బీహార్‌లో ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్, ముజఫర్‌పూర్‌ల్లో ఖర్గే శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గన్నారు. ఈ సందర్భంగా సమస్తిపూర్‌లో ఖర్గే హెలికాప్టర్‌ను ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు.

## హస్తం, కమలం 'మధ్య' పోరు

- గిరిజన ఓటు బ్యాంకుతో కాంగ్రెస్
- హిందుత్వ రాజకీయాలతో కాషాయ పార్టీ
- సిట్టింగ్‌లను మార్చిన బీజేపీ
- రాహుల్ జోడో యాత్ర ప్రభావం




తరంగాలు-దేవాస్:

ఇక్కడ కాంగ్రెస్ నుంచి రాజేంద్ర మాలవియా, బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ మహేంద్రసింగ్ సోలంకి పోటీ పడుతున్నారు. బలారు, కుల ప్రాతిపదికన కేటాయింపు జరిగింది. మాలవీయ, సోలంకి ఇద్దరూ ఒకే సామాజిక తరగతికి చెందినవారే. సోలంకికి ఆర్‌ఎస్‌ఎస్ బలం లభించగా గత ఎన్నికల్లో గెలిచినా ఈసారి అధికార వ్యతిరేకత, గ్రామాల్లో ఉపాధి లేమి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఖర్గోన్: ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోర్లాల్ ఖర్తే, బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపి గజేంద్ర పటేల్ పోటీ చేస్తున్నారు. ఎస్టీ రిజర్వ్‌డ్ సీటు కావడంతో గిరిజనుల ప్రాభల్యమెక్కువ.. ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ భావజాలాన్ని నూరిపోస్తోంది. హిందు, ముస్లింల మధ్య ఘర్షణలు చర్చనీయాంశమవుతున్నాయి. 2022లో రామనవమి తర్వాత జరిగిన అల్లర్లలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వం బుల్డోజర్లతో ముస్లిం నివాసాలను, షాపులను కూల్చివేసింది. -మిగతా 2 లో

# తడిసిన ధాన్యం కొనండి

(మొదటి తరువాయి)

పిడుగు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై సీఎం విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో పిడుగుపాటుతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి తగిన వైద్య సాయం అందేలా చూడాలని అక్కడి అధికారులను ఆదేశించారు.

# 10 గ్యారంటీలను ప్రకటించిన కేజ్రీవాల్




(మొదటి తరువాయి)

చూస్తామని తెలిపారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నాయకులతో కలిసి ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ పది గ్యారంటీలను ఇప్పటికే ప్రకటించాలనుకున్నా, తన అరెస్టు కారణంగా ఆలస్యమైందని కేజ్రీవాల్ చెప్పారు. ఈ గ్యారంటీల గురించి ఇండియా వేదిక నాయకులతో చర్చించలేదని, తనకు అంత సమయం లేదని, అయితే వారు భావసారుప్యత ఉన్నందున వారెవ్వరూ అభ్యంతరం చెప్పరనే నమ్మకం తనకుందని కేజ్రీవాల్ తెలిపారు. 'ఈ పది గ్యారెంటీలు భారత దేశ విజన్ లాంటివి. ఏ దేశానికైనా పునాది వంటివి. ఇవి లేకుండా దేశం ముందుకు సాగదు. వచ్చే ఐదేళ్లలో ఈ గ్యారెంటీలు అమలు చేస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. బిజెపిలో 75 ఏళ్లకే పదవీ విరమణ నిబంధనను తీసుకొచ్చిందని గుర్తు చేస్తూ త్వరలోనే 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్న మోడీ స్థానంలో ప్రధాని అభ్యర్థి ఎవ్వరో చెప్పకుండా బిజెపి దాటవేస్తోందని చెప్పారు. దీనిపై మోడీ కూడా మౌనంగా ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. 2014లో ఇదే నిబంధనతో అద్వానీని పదవీ విరమణ చేయించిన మోడీ బృందానికి ఇప్పుడు ఆ నిబంధన గుర్తుకురావడం లేదా? అని ఆయన ప్రశ్నించారు.

ఆమాద్మీ పది గ్యారెంటీలు ఇవే..

1. 24 గంటలూ నిరంత విద్యుత్
2. అందరికీ నాణ్యమైన విద్య
3. అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య సదుపాయాలు
4. జాతీయ భద్రతకు మొదటి ప్రాధాన్యత
5. అగ్ని వీర్ పథకం రద్దు
6. రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర
7. ఢిల్లీకి పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా
8. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన
9. అవినీతి నిర్మూలన
10. జిఎస్‌టి సరళీకరణ

# ఖర్గే హెలికాప్టర్‌లో ఇసి సోదాలు

(మొదటి తరువాయి)

దీనిపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రతిపక్ష నాయకులనే ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించింది. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ నాయకులను మాత్రం ఇష్టానుసారం తిరగడానికి అనుమతిస్తున్నారని పేర్కొంది. గతంలో రాహుల్‌గాంధీ హెలికాప్టర్‌ను కేరళలో తనిఖీ చేశారని, ఇప్పుడు బీహార్‌లో ఖర్గే హెలికాప్టర్‌ను తనిఖీ చేశారని కాంగ్రెస్ పార్టీ బీహార్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజేశ్ రాథోర్ తెలిపారు. అలాగే అధికారులు తనిఖీ చేస్తున్న వీడియోను కూడా ఆయన పోస్టు చేశారు. 'కాంగ్రెస్ నాయకుల హెలికాప్టర్లను తనిఖీ చేయడం సాధారణ విషయమేనా? ఎన్‌డిఎ అగ్రనాయకుల హెలికాప్టర్లలోనూ ఇలాంటి తనిఖీలు చేశారా? ఈ విషయాన్ని ఎన్నికల సంఘం స్పష్టం చేయాలి' అని రాథోర్ ప్రశ్నించారు. 'ఇలాంటీ రికార్డులన్నింటీని ఇసి బహిరంగపరచాలి లేకుండే ఇసి ప్రతిపక్ష నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని వారిని నిరోధించడానికి, ఎన్‌డిఎ నాయకులను స్వేచ్ఛగా తిరగడానికి అనుమతించినట్లు అర్థం అవుతుంది' అని పేర్కొన్నారు.

# ఈదురుగాలుల వర్షం..

**- ఇబ్బంది పడ్డ ఎన్నికల సిబ్బంది**
**- ఆసిఫాబాద్‌లో తెగిన గుండివాగు తాత్కాలిక వంతెన**




**తరంగాలు -కామారెడ్డి / ఆసిఫాబాద్**

అకాల వర్షానికి, ఈదురుగాలులకు ఎన్నికల కోసం సిద్ధమవుతున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మైదానంలో అధికారులు ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం అనుకోకుండా ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టెంట్ పడిపోయి టెంట్ నుంచి నీళ్లు రావడంతో నిలబడటానికి సైతం సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. కొంతమంది ఫ్లెక్సీలు కప్పుకొని వర్షం పడకుండా జాగ్రత్త పడగా, కొందరు తమ సామగ్రిని పట్టుకొని కళాశాల వరండాలోకి పరుగులు తీశారు. భారీ వర్షం కురవడంతో ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ కలవకుండా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# నేడే పోలింగ్

(మొదటి తరువాయి)

నివృత్తి చేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభిస్తారు. సమ్యస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు, మిగతా 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35,809 పోలింగ్ కేంద్రాల్లో 3,32,32,318 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి వరుసలో నిలబడే వారికి ఎంత సమయమైనా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి జీపీఎస్ వాహనంలో కేటాయించిన స్ట్రాంగ్ రూంలకు తరలిస్తారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాటికి మూడంచెల భద్రత కల్పిస్తారు. ఇన్నర్ సర్కిల్‌లో కేంద్ర దళాలు, సెకండ్ సర్కిల్‌లో స్టేట్ రిజర్వ్ దళాలు, చివరి సర్కిల్‌లో స్థానిక పోలీసులు పహారా కాస్తారు. రాష్ట్రంలో ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 525 మంది అభ్యర్థులు రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 525 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధానంగా ముఖాముఖి పోటీ నెలకొని ఉంది. బీజేపీ బలంగా ఉన్న కరీంనగర్, సికింద్రాబాద్, నిజామాబాద్ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ ఉందని భావిస్తున్నారు. పార్టీ మారి ఇతర పార్టీ



అభ్యర్థులుగా బరిలో నిలిచిన దానం నాగేందర్, కడియం కావ్య, బీబీ పాటిల్, రంజిత్ రెడ్డికి ఈ ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి, లోక్‌సభకు పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాజిరెడ్డి గోవర్ధన్‌లకు సైతం ఈ ఎన్నికలు చావోరేవో తేల్చనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. డబ్బు, అధికారం, కులం, తదితర అంశాల ప్రాతిపదికన హెూరాహెూరీగా సాగిన ఎన్నికల సంగ్రామంలో ఓటర్లు ఎవరిని కనికరించారన్నది జూన్ 4న తేలనుంది.

ఈవీఎంలు మొరాయిస్తే రీప్లేస్

పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలు మొరాయిస్తే ఈసీ నిబంధనల ప్రకారం సెక్టర్ ఆఫీసర్లు మార్చనున్నారు. ఇందుకోసం 25 శాతం ఈవీఎంలను అదనంగా అన్ని నియోజక వర్గాల వారీగా అందుబాటులో ఉంచారు. చిన్న చిన్న సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే బాగు చేసేందుకు వాటిని సరఫరా చేసిన ఈసీఐఎల్ కంపెనీ ఇంజినీర్లు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఇద్దరేసి చొప్పున అందుబాటులో ఉంటారు. పోలింగ్ స్టేషన్లో దౌర్జన్యం, ఓట్ల గందర గోళం, రిగ్గింగ్, ప్రలోభాలు లాంటి సంఘటనలు జరిగితే స్థానికి పీవో ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్నికల సంఘం రీపోలింగ్‌కు ఆదేశిస్తుంది.

ఓటర్లకు ఈసీ సూచనలు

1). ఓటు వేయడానికి వెళ్లేటప్పుడు ఎవరూ తమ మొబైల్‌ని తీసుకెళ్లకూడదు.

2). ఓటు వేసేటప్పుడు స్లిప్ కనిపించే వరకు (7 సెకన్లు) బటన్‌ను నొక్కి ఉంచండి.

3) ఈవీఎం మెషీన్‌లోని బటన్‌ను నొక్కినప్పుడు స్లిప్ బయటకు వచ్చే వరకు బటన్ నుండి వేలిని తీసివేయకూడదని గుర్తుంచుకోండి.

4) స్లిప్‌తో మీ ఓటు వేశామని నిర్ధారించుకున్న తర్వాత బయటకు రండి

5). మీ ఓటు ఇదివరకే ఎవరైనా వేస్తే వెంటనే పీవోకు ఫిర్యాదు చేసి టెండర్ ఓటు వేయవచ్చు

6). పోలింగ్ స్టేషన్లో అవకతవకలు జరిగితే వెంటనే సీ విజిల్, 1950 టోల్‌ఫ్రీ నెంబర్ ఎన్‌జీఎస్‌పీ పోర్టల్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయండి.

# హస్తం, కమలం 'మధ్య' పోరు


(మొదటి తరువాయి)

దాంతో ముస్లింలు బీజేపీని వ్యతిరేకిస్తున్నారు. తాజాగా ధార్, ఖర్గోన్ జిల్లాల్లో మోడీ పర్యటించారు.

**ఉజ్జయిని:** ఎస్సీ రిజర్వుడ్ సీటు ఉజ్జయినిలో కాంగ్రెస్ నుంచి మహేశ్ పర్మార్‌కు పోటీగా బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ ఫిరోజియా తలపడుతున్నారు. ఈ నియోజకవర్గంలో 63 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ క్షిప్రా నది అభివృద్ధి మరిచిందని, ఆ నదిని శుద్ధిచేసేంత వరకు పోరాడతానని కంకణం కట్టుకున్న మహేశ్‌కు ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది.

మందసౌర్: నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి దిలీప్ సింగ్ గుప్తా, బీజేపీ నుంచి సుధీర్ గుప్తా పోటీపడుతున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఇవిఎంల పనితీరుపై అనుమానం వ్యక్తం చేసింది. అయితే ఈసారి ఎన్నికల్లో రాహుల్ గాంధీ చేసిన పాదయాత్రకు విశేష స్పందన కనిపించడంతో హస్తం శ్రేణులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మోడీ ప్రభుత్వం తెచ్చిన అగ్నిపథ్ పథకంపై యువత వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. అగ్నిపథ్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ వైపు యువత ఆశక్తి చూపుతున్నారు.

రత్లామ్: నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి కంతిలాల్ భురియా, సిట్టింగ్ ఎంపి గుమన్ సింగ్‌ను మార్చి అనిత నగర్ సింగ్ చౌహాన్‌కు బీజేపీ టికెట్ ఇచ్చింది. రత్లామ్ కాంగ్రెస్ కంచుకోట. ఆ పార్టీకి చెందిన దిలీప్ సింగ్ భురియా, కాంతిలాల్ భురియాలే ఈ స్థానంలో గెలుస్తూ వచ్చారు. కానీ 2014లో దిలీప్ సింగ్




భురియా బీజేపీలో చేరి పోటీ చేసి గెలిచారు. అందుకే అక్కడ బీజేపీ గెలిచింది.

ఖాండ్వాలో కాంగ్రెస్‌కు పట్టు ఉండేది. హస్తం రెబల్స్ బీజేపీకి తావిచ్చారు. ఎమర్జెన్సీ తర్వాత జనసంఘ్, కాంగ్రెస్‌లో చీలికలు తెచ్చింది. రామజన్మభూమి వ్యవహారం బీజేపీని బలపరిచింది. ఇక్కడ కాంగ్రెస్ నుంచి నరేంద్ర పటేల్, బీజేపీ నుంచి జ్ఞానేశ్వర్ పాటిల్ పోటీ చేస్తున్నారు.

ఇండోర్: మధ్యప్రదేశ్‌లో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం ఇండోర్‌లో చివరి క్షణంలో కాంగ్రెస్ అభ్యర్థి అక్షరు కాంతి బామ్ తన నామినేషన్ ఉపసంహరించుకుని బీజెపిలో చేరారు. దీంతో బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లల్వానీకీ గెలుపు ఖాయమైపోయినట్లే. కానీ బరిలో మరో 14 మంది అభ్యర్థులు ఉండటంతో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో నోటాకు ప్రజలు ఓటేయాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

## సొంత పార్టీ ఎమ్మెల్యే అసెంబ్లీ స్థానాన్నే మరిచిపోయిన మధ్యప్రదేశ్ సీఎం

**భోపాల్ :** ఎన్నికల ప్రచారంలో సొంత పార్టీ అసెంబ్లీ స్థానాన్నే మరిచిపోయి మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ నవ్వులపాలయ్యారు. ఆయన శుక్రవారం ఇండోర్ జిల్లా మోవ్ అసెంబ్లీ పరిధిలోని జనపవ్‌లో జరిగిన ప్రచార సభలో ప్రసంగించారు. 'మంత్రి కైలాష్ విజయ వర్గియాకుపుట్టినరోజు శుభాకాంక్షలు. ఇప్పుడు ఉషాజీ ఇక్కడ ఎమ్మెల్యేగా లేకపోయినా.. ఇంతకుముందు ఉషా జీ ఇక్కడ మ్మెల్యేగా ఉన్నారు.' అని సీఎం అన్నారు. అయితే వెంటనే ఉషాజీ ఇక్కడ ఎమ్మెల్యే అని సభకు హాజరైన జనం కేకలు పెట్టడంతో తన పొరపాటును సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. వెంటనే 'భారత్ మాతా కీ జై' అని నినదించారు. మళ్లీ వెంటనే క్షమించండి దీదీ అని ఉషాజీనుద్దేశించి ఉద్దేశించి 'మిమ్మల్ని ఇండోర్ 3కి మార్చారని అనుకున్నాను' అన్నారు. వేదికపై ఇండోర్ 3 అసెంబ్లీ ఎమ్మెల్యే గోలు శుక్లా కూడా సిఎం మాటలతో షాక్ అయ్యారు. లేచి నిల్చొని ఇండోర్ సెగ్మెంట్ 3 ఎమ్మెల్యే తానేనని చెప్పుకున్నారు. ఈ వీడియోను మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో షేర్ చేసింది. 'మోహన్ యాదవ్ జీ, ఇది ఎలాంటి అధికార మత్తు? మీ ఎమ్మెల్యేను కూడా మీరు గుర్తించనప్పుడు.. ప్రజలు ఏ ఆశతో మీకు ఓటు వేస్తారు అని ప్రశ్నించింది. పేపర్ స్లిప్ ద్వారా సిఎం అయితే.. అహంకారంతో అందరినీ మరిచిపోతారని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది.

# ముస్లింలపై మళ్లీ మోడీ అక్కసు

(మొదటి తరువాయి)

విరుద్ధంగా తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ని అమల్జేసితీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. మోడీ బతికుండగా సిఎఎని ఎవ్వరూ రద్దు చేయలేరంటూ సవాళ్లు విసిరారు. దళితులు, ఆదివాసీలకంటే కొన్ని ప్రాంతాల్లో ముస్లింలే వెనుకబడివున్నారంటూ నివేదికలు ఘోషిస్తున్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తున్నాయి. శషభిషలకు తావులేకుండా బిజెపి వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని మోడీ మరోమారు పునరుద్ఘాటించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు తాము పూర్తి వ్యతిరేకమని ఆయన తేల్చిచెప్పారు. ఇటు ముస్లింలపై అక్కసు



వెళ్లగక్కుతూనే మరోవైపు హిందూ ఓటర్ల సమీకరణ కోసం బెంగాల్ పర్యటనలోనూ మోడీ రామజపం చేశారు. 'మత ప్రాతిపదికన ఎవ్వరూ రిజర్వేషన్లు ఇవ్వలేరు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్ల జోలికి ఎవ్వరూ రాలేరు. శ్రీరామనవని జరుపుకోవడాన్ని ఎవ్వరూ ఆపలేరు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా రద్దు కాబోదు. సిఎఎ అమలును ఎవ్వరూ ఆపలేరు' అని మోడీ ప్రసంగం అసాంతం మత ప్రాతిపదికన ప్రజలను చీల్చేలా సాగింది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా పౌరసత్వానికి మతం రంగు పులిమి తీసుకొచ్చిన సిఎఎను రద్దు చేయాల్సిన అవసరాన్ని ప్రతిపక్షాల ఐక్య వేదికలోని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. సిఎఎను అమల్జేయబోమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఇప్పటికే ప్రకటించారు కూడా. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కూడా బెంగాల్‌లో సిఎఎని అమల్జేయబోమని తెలిపారు.

# కొత్త ఓటర్లను ఆకర్షించుటకు యువ పోలింగ్ కేంద్రం...






**-వరంగల్ జిల్లా కలెక్టర్/ రిటర్నింగ్ అధికారి పి. ప్రావిణ్య...**
**-యువత నిర్వహించే పోలింగ్ స్టేషన్ సందర్శన...**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

కొత్త ఓటర్లను ఆకర్షించుటకు యువ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్/ రిటర్నింగ్ అధికారి పి. ప్రావిణ్య అన్నారు. 15- వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి లోని 106- వరంగల్ (తూర్పు)అసెంబ్లీ నియోజక వర్గ పరిధి లో సి కే ఎం కళాశాల లో పూర్తి గా యువత చే నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం.చేస్తూ సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు నియోజక వర్గ పరిధి లో ప్రత్యేకం గా యువత తో పాటు మహిళలచే దివ్యాంగుల చే ప్రత్యేకం గా నిర్వహించబడే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సి కే ఎం కళాశాల లో పూర్తి గా యువత చే నిర్వహించేలా పోలింగ్ కేంద్రం నిర్వహించబడుతుందని, ఇందులో పూల ప్రవేశం ద్వారా ఫ్లెక్సీతో ఓటర్లకు స్వాగతం పలికే బ్యానర్ సెల్ఫీ పాయింట్ తో పాటు ప్రవేశ ద్వారం నుండి పోలింగ్ స్టేషన్ వరకు గ్రీన్ కార్పెట్ల ఏర్పాటు బెలూన్లతో పోలింగ్ స్టేషన్ అలంకరణ సంకేతాల బోర్డుల ఏర్పాటు తో పాటు రోజ్ ఫ్లవర్స్ టేబుల్స్ బట్ట తో పూర్తిగా కప్పబడి ఉంటాయని పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ తో పాటు వారికి వాష్ రూమ్స్ ల సదుపాయం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.దీనికి తోడుగా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యంగా పోలింగ్ కేంద్రం, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఒక యువ పోలింగ్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా సీపీ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి డి ఆర్ డి డి పి ఆర్ ఓ అయుబ్ అలీ, డిఆర్డీఓ కౌసల్య, డి ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరావు ని భారీ మెజారిటీతో గెలిపించాలి.

**-ప్రజలకు బి ఆర్ ఎస్ మహిళ నాయకురాలు ఉబ్బలపల్లి నీరోషా పిలుపు.**



తరంగాలు //ఖమ్మం టౌన్ //

ఖమ్మం బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా కోరారు. పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బీజేపీ, గతంలో పాలించిన కాంగ్రెస్ లు తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థులు గెలిస్తే నే తెలంగాణ ప్రజల కష్టాలు తీరుతాయని నీరోషా తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మోసపోయి ఉన్నారు ఇప్పుడు మళ్ళీ బి ఆర్ ఎస్ కెసిఆర్ కావాలి అని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికీ హామాలు చేయలేదు .రైతులకు రెండు లక్షల రుణమపి చేయలేదు అని ఆమె చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ ని గెలిపించడమే లక్ష్యంగా పనిచేసి నామా నాగేశ్వరావు ఈవీయం నెంబర్ 1 పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆమె కోరారు.

# 2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

**-మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు :**

తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

**-జిల్లా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వెల్లడించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత .

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

జిల్లాలో జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో రేపు ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది,

**-ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**

తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారంపరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి 253 పోలింగ్ కేంద్రాలకు గాను శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలోని 253 పోలింగ్ కేంద్రాలకు గాను 1212 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని, దానిలో పిఓలు 303, ఏపీవోలు 303 మరియు ఓపిఓలు 606 మందిని ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను కేటాయించామని తెలిపారు.



సామాగ్రి మరియు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేర్చుటకు గాను 49 బస్సులను అందుబాటులో ఉంచామని, అదనంగా 3 బస్సులను అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేపట్టామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని ఆమె తెలిపారు. త్రాగునీరు,వైద్య శిబిరం,అల్పాహారం, భోజన వసతి షామీయానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయగా,పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా



అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మా దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, చుంచుపల్లి డిప్యూటీ తాసిల్దార్, మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఘన స్వాగతం పలికిన నేతలు




తరంగాలు-తలకొండపల్లి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాగర్ కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి కి మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వ గ్రామమైన ఖానాపూర్ లో ఆయన నివాసానికి విచ్చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గార్లతో ఎన్నికల సరళి పై చర్చించారు

# లోక్ సభ ఎన్నికల పోలింగ్ కి కట్టుదిట్టమైన

## పోలీసు భద్రత తో ఇవియం ల తరలింపు






**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్**

**తరంగాలు /మహబూబాబాద్**

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి జరగనున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం తో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించి పోలింగ్ శాతం పెంచాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో సిబ్బంది కి పోలింగ్ సామాగ్రి పంపిణీ స్వయంగా పరిశీలించారు. మహబూబాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందినవి తెలంగాణ సాంఘీక సంక్షేమ జూనియర్ (బాలికల) కళాశాలలో , డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం నకు చెందినవి సెయింట్ అగస్టీన్ హై స్కూల్ మరిపెడ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను ప్రశాంతంగా జరిగిందన్నారు లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను వివిధ శాఖల నోడల్ అధికారులు సిబ్బంది ముఖ్య ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాల్సి నదిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూం ను పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి పోలింగ్ లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. జరగనున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా (16 ) మహబూబాబాద్ పార్లమెంట్ లోని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో డోర్నకల్ , మహబూబాబాద్, నర్సంపేట నియోజక వర్గాలలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరియు పినపాక,ఇల్లందు,భద్రాచలం,ములుగు నియోజక వర్గంలో పోలింగ్ సమయాన్ని ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ( ఈసీ) ఉత్తర్వులను పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు అలాగే దివ్యంగా ఓటర్లకు ర్యాంప్ మరియు ట్రై సైకిల్ ఏర్పాటు చేయడం జరిగిందని , పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో, ఆర్డీవో అలివేలు, జడ్పీ సిఇఓ నర్మద, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్ స్వీప్ నోడల్ అధికారి మరియు జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి మారియన్న, సంబంధిత నోడల్ అధికారులు, పిఓలు , ఏపీవోలు, ఓ పి ఓ లు తదితరుల సమక్షంలో పోలింగ్ సామాగ్రి తరలింపు జరిగింది.

## సాంబయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన..

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కడియం కావ్య...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

వర్ధన్నపేట నియోజకవర్గం 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందల సాంబయ్య మృతి చెందాడు. విషమం తెలుసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యతో కలిసి సాంబయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన, గ్రామ నాయకులు పోలం అనిల్ రెడ్డి, మార్త రవీందర్, మెరుగు రాజేష్, సముద్రాల మధు, నలుబోలు రవీందర్, మెరుగు మొగిలి, వంశీ, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ను దర్శించుకున్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.



**తరంగాలు -వనపర్తి**

కాశీంనగర్ ఎర్రగట్టు తాండ లో గ్రామస్థుల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లెల ఆదిత్య రెడ్డి పూజలో పాల్గొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది గుడి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సత్య రెడ్డి గోపాల్ పేట మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి

**-వనపర్తి అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్**




**త ర ం గా ల ు - ఆత్మకూరు**

పార్లమెంటు ఎన్నికల దృశ్య పరిశీలన సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వి లే క ర ు ల తో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలో 35 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వాటిలో రెండు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఇదివరకు 38 గురిని బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 60మందిని భద్రత సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఐదు మొబైల్ టీంలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి బందోబస్తుకు ఒక ఎస్ఐ, సీఐ పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. ఇటి కార్యక్రమంలో ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**-వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు,**
**-జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**




**తరంగాలు వనపర్తి**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రేపు వనపర్తి జిల్లాలో జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి శుభాకాంక్షలు తెలుపుతూ సాగనంపారు. ఉదయం నుండి చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 307 పోలింగ్ స్టేషన్ లకు 32 రూట్ లు 16 కౌంటర్ లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవియం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడ తో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఒపటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా జిల్లా ప్రజలను కోరారు.

# పోలింగ్ విధులకు డుమ్మా

**- నల్లగొండ ఎంపీ నియోజకవర్గ పరిధిలో గైర్హాజరు**
**- 48 మందిపై కేసు నమోదు**



**తరంగాలు -దేవరకొండ**

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ విధులకు హాజరుకావాల్సిన 48 మంది సిబ్బంది గైర్హాజరయ్యారు. పోలింగ్, అథర్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు 48 మంది రిపోర్టు చేయాల్సి ఉండగా.. ఇంతవరకు విధులకు హాజరుకాలేదు. దాంతో వీరి మీద దేవరకొం డ అసెంబ్లీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.శ్రీనివాసులు దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గైర్హాజరైన సిబ్బందిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 కింద, ఐపీసీ సెక్షన్ 134ఆర్పీ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన.. దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములును, స్పెషల్ కలెక్టర్‌ను, పార్లమెంట్ డిప్యూటీ ఆర్ఓ ఎన్.నటరాజన్‌ను ఆదివారం ఆదేశించినట్టు తెలుస్తోంది. దాంతో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు ఫిర్యాదు మేరకు దేవరకొండ సీఐ 48 మందిపై కేసు నమోదు చేశారు. కాగా, ఈ నెల మొదటి వారంలోనే ఎన్నికల విధులకు హాజరుకావాల్సిన అధికారులకు శిక్షణా తరగతులు కూడా ఏర్పాటుచేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న వీరు విధులకు హాజరుకాకపోవడంతో కలెక్టర్, సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.

# పోలింగ్ కు సర్వం సిద్ధం..

-కేంద్రాలకు చేరిన ఎన్నికల సిబ్బంది..
- చెక్ లిస్ట్ ఆధారంగా సామాగ్రి సరిచూసుకోవాలి..
- పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు..
- సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా..





**తరంగాలు-అశ్వారావుపేట**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను భద్రాద్రి ఈ కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సాధారణ పరిశీలకుల తో కలిసి ఆదివారం సందర్శించారు. 17 వ జనరల్ ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని 118 వ ఎస్టీ రిజర్వ్డ్ అసెంబ్లీ అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించి 184 పోలింగ్ కేంద్రాలకు గాను స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 184 పోలింగ్ కేంద్రాలకు గాను మొత్తం 880 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని దానిలో పి ఓ లు 220, ఏ పీ వో లు 220 మరియు ఓ పి ఓ లు 440 మంది ఉన్నారని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి,షామియానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయగా, పిఓ,ఏపీఓ, ఓ.పి.ఓ ల తో కూడిన బృందాలు హాజరు అయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం ల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు.ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా సిబ్బంది కి పోలింగ్ సామాగ్రిని పక్కగా అందించాలని,చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది సరి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసులు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి,సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తాహశీల్దార్ వి.క్రిష్ణ ప్రసాద్ మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈ ఎన్నికలతోనే దేశ భవిష్యత్తు

-ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి




**తరంగాలు-మిర్యాలగూడ**

ఈ పార్లమెంట్ ఎన్నికలతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, లౌకికవాదాన్ని బలపరిచేందుకు ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలపై దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఆధారపడి ఉందని అన్నారు. యువత భవిష్యత్తు ఈ ఎన్నికలతో ముడిపడి ఉందని, దేశ సమగ్రతను కాపాడేందుకు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పదేండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని, మతం పేరిట విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ది పొందాలని చూసిందని విమర్శించారు. అలాగే దేశ సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టిందని తెలిపారు. రిజర్వేషన్లు రద్దుచేసి బడుగు, బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా దేశ ప్రజలపై మమకారం ఉన్నట్టు మోడీ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. పదేండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రజలకు చెప్పుకునేందుకు ఏమీ లేకనే ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు మోడీ ప్రభుత్వం ఇప్పటికీ అనేక కుట్రలు చేస్తోందని తెలిపారు. దేశంలో రానున్నది లౌకిక ప్రభుత్వమని జోస్యం చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన మూడు విడతల పోలింగ్‌లలో ఎన్డీఏ కూటమికి ప్రతికూల వాతావరణం నెలకొందని, నేడు జరిగే నాలుగో విడత పోలింగ్‌లో కూడా మోడీకి వ్యతిరేకంగా ఓటు వేసేందుకు ప్రజల సిద్ధమయ్యారని అన్నారు. ఎన్డీఏ కూటమికి 200 సీట్లు దాటవని, ఇండియా బ్లాక్‌కే స్పష్టమైన మెజార్టీ రాబోతుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వ మోసపూరిత మాటలను ప్రజలందరూ గ్రహించారని తెలిపారు. ప్రజలు అన్ని విషయాల ను పరిగణనలోకి తీసుకొని ఆలోచించి లౌకికవాదాన్ని బలపరిచేందుకు ఇండియా కూటమిలోని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి

-నర్సుల సేవలు వెలకట్టలేనివి-పలువురి వైద్యుల ప్రశంసలు
- ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం
- ఆస్పత్రుల్లో వేడుకలు





**తరంగాలు-హైదరాబాద్**

రోగులకు నర్సింగ్ ఆఫీసర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని పలువురు డాక్టర్లు ప్రశంసించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం మే12 సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆస్పత్రుల్లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని నిలోఫర్ మాతా, శిశు ఆస్పత్రి, సనత్‌నగర్ ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌తో పాటు వరంగల్ ఎంజీఎం, నిజామాబాద్, నల్లగొండ, వనపర్తి తదితర జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నైటింగేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ 1820 మే 12న ఇటలీలో జన్మించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జీవితం ఆదర్శమని కొనియాడారు. 1853లో లండన్‌లోని ఒక మహిళల ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా చేరిన నైటింగేల్, 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకువెళ్లిందని గుర్తుచేశారు. 1859లో 'నోట్స్ ఆన్ నర్సింగ్' అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజీని కూడా స్థాపించిందని తెలిపారు. నైటింగేల్ సేవలను గుర్తించిన 'ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్' సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టినరోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్లు రోగులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. రాష్ట్రంలో నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు, నర్సింగ్ కౌన్సిల్‌కు ఎన్నికలు, డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్‌లో నర్సింగ్ ఆఫీసర్ల విభాగంలో వసతుల కల్పన, 2021లో నియామకమైన నర్సులకు రెగ్యులరైజేషన్ ప్రక్రియలో జాప్యాన్ని నివారించాలని చాలా కాలం నుంచి నర్సింగ్ ఆఫీసర్లు కోరుతున్న సంగతి తెలిసిందే. సనత్‌నగర్ ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీలో నిర్వహించిన వేడుకల్లో డీన్ శిరీష్ కుమార్ చౌహాన్, ఎం.ఎస్.రాధిక నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ప్రకాశ్ బాబు, అధ్యక్షులు ఎం.రామాంజనేయులు, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.మంజులత తదితరులు పాల్గొన్నారు.

నిలోఫర్ ఆస్పత్రిలో నిర్వహించిన వేడుకల్లో ఆ ఆస్పత్రి సీఎస్ ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వప్న, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన నర్సింగ్ ఆఫీసర్లకు బహుమతులు అందజేశారు.

## ప్రభుత్వ విప్ మామ సుబ్బురు సత్తయ్య అంత్యక్రియలు: హాజరైన ప్రముఖులు..



**తరంగాలు-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత తండ్రి సుబ్బురు సత్తయ్య అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతిచెందగా, ఆదివారం చందుపట్ల గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై, బీర్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ అంత్యక్రియలకు హాజరైన వారిలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్, మహిళా అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, భువనగిరి, యాదగిరిగుట్ట జడ్పిటిసిలు సుబ్బురు బీరు మల్లయ్య తోటకూర అనురాధ , భువనగిరి, ఆలేరు నియోజకవర్గం లోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు అధ్యక్షులు హాజరయ్యారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో పలువురి చేరిక



**తరంగాలు-వలిగొండ రూరల్**

మండలంలోని ఎం తుర్కపల్లికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, నోముల నరేందర్, సత్యనారాయణ, మాసంపెల్లి శ్రీరాములు, సల్ల మచ్చగిరి, సింగనబోయిన నరసింహ, బెల్లి లింగయ్య, బట్టు సాయి, బట్టు నరేష్, బాదే సురేష్, బట్టు శ్రావణ్, మునగాల నరేష్, మొగిలిపాక యాదయ్య, బట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్



**తరంగాలు-వనపర్తి**

వనపర్తి మున్సిపాలిటీ 28 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ శ్రీమతి మంజుల వారి భర్త గోపాల్ యాదవ్ కి బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సందర్భంగా శ్రీమతి మంజుల గోపాల్ యాదవ్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలకై పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ ఉద్యమ ఆశయాలకు వ్యతిరేకంగా అవినీతి కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని తెలంగాణ ఖజానాను ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి మోస్తున్నాడని రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి పార్లమెంట్ ఎన్నికల పేరిట ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ అవినీతిని అడ్డుకోవాలంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కె సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పాలనకు ఆకర్షితులై బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందని రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యాగారి ప్రభాకర్ రెడ్డి, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, బాసెట్టి శ్రీను చిత్తారి ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, కదిరి మధు, వెంకటేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్..



**తరంగాలు-డిచ్ పల్లి**

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం సందర్శించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి డిచ్ పల్లి మండలంలోని సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం ల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సహాయ ఏఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

**కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌంటింగ్ హాల్ స్ట్రాంగ్ రూం కు పోస్టల్ బ్యాలెట్ల తరలింపు..**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూం కు ఆదివారం తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీయ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల నుండి వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను ముందుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్ట్రాంగ్ రూంలో భద్రపర్చగా, వాటిని పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కంటైనర్ వాహనంలో ఆదివారం కౌంటింగ్ సెంటర్ స్ట్రాంగ్ రూం కు చేర్చారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్లను జాగ్రత్తగా భద్రపర్చి, స్ట్రాంగ్ రూంకు సీల్ వేశారు.

## రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి: కర్ణ బ్రహ్మానందరెడ్డి



**తరంగాలు-నాగార్జునసాగర్**

నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని పార్టీలకు అతీతంగా గెలిపించాలని కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నలగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో తోచని స్థితిలో ఉన్న బిఆర్ఎస్ ను వదిలి జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చేయగల దమ్మున్న వ్యక్తి కావడంతో బిఅరెస్ ను వదిలి రఘు రెడ్డి గెలుపు కోసం కృషి చేసినట్టు తెలిపారు. వ్యక్తిగతంగా కుందూరు కుటుంభమంత మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలు వ్యక్తులను సైతం ఆపదలో ఆదుకునే గుణం కలిగిన వ్యక్తులు అందుకే రాజీనామా చేసి రఘువీరుడికి సంపూర్ణ మద్దతు తెలిపినట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి, టిఆర్ఎస్ కు చెందిన ఒకటో వార్డు ఎస్టీ సెల్ అధ్యక్షులు కందేల వెంకటేశ్వర్లు మరియు 3వ వార్డు అధ్యక్షులు ఊర శ్రీనివాస్,యాదవ సంఘం సాగర్ అధ్యక్షులు వెంకటయ్య,టౌన్ కార్యదర్శి కృష్ణయ్య,7వ వార్డు అధ్యక్షులు కొండలు,5వ వార్డు అధ్యక్షులు సిరికొండ మధు,మహిళ అధ్యక్షురాలు మాధవి,కార్యదర్శి విజయ,నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి: కర్ణ బ్రహ్మానందరెడ్డి

## నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు



**తరంగాలు-రామారెడ్డి**

రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన కట్ట బాబు భార్య కాపురానికి రావడం లేదని రథాల గైన్ లోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించగా, గమనించిన పోలీసులు, ఫైర్ సిబ్బంది సహకారంతో సురక్షితంగా క్రిందికి దించారు. సాహసం చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులను ప్రజలు అభినందించారు. సంఘటనలో ఎస్సై విజయ్ కొండ, పోలీస్ సిబ్బంది రంజిత్ రెడ్డి, మురళి మోహన్, వెంకటేష్ తదితరులు ఉన్నారు

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే



**తరంగాలు-తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కేసిడి దేవిరెడ్డి సంతాప సభకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.నరేష్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పేరాల వీరేష్, మందుల సూర్య కిరణ్, ధరావత్ జుమీలాల్ తదితరులు పాల్గొన్నారు..

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వచ్చిన అధికార యంత్రాంగం



**తరంగాలు-ఆళ్ళపల్లి**

ఆళ్ళపల్లి మండలంలో నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు వివిధ ప్రాంతాల నుంచి ఎన్నికల ప్రత్యేక అధికారాలు ఆదివారం చేరుకున్నారు. అందులో భాగంగా ఆళ్ళపల్లిలోని హైస్కూల్ లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పి.ఓగా జి.దేవదాస్, అలాగే ఏపీఓగా కె.అరుణ కుమారి, ఓపీఓలుగా జె.సుధాకర్, పి.బుచ్చిబాబు, తదితర అధికార యంత్రాంగం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా పి.ఓ మాట్లాడుతూ.. నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామన్నారు. మండల పరిధిలోని ప్రతి పౌరుడు ఈ పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొని ఓటేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చిన ఎన్నికల ప్రత్యేక అధికారాలను టేకులపల్లి సీ.ఐ టి.సురేష్, స్థానిక ఎస్సై ఈ.రతీష్, తహసీల్దార్ శకుంతల, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ బి.శ్రీనివాస్ లు కలిశారు.

# బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లోకి చేరికలు



**తరంగాలు-ఉప్పునుంతల**

అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం పిరాట్వానీపల్లి గ్రామంలో బీఆర్స్ పార్టీకి భారీ షాక్ తలిగింది. అచ్చంపేట పట్టణంలో డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా శ్రేయస్సు కోరుకునే మన ప్రాంత బిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వంలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పుకొచ్చారు. ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, కేంద్రంలో రాహుల్ గాంధీ తోనే ఈ దేశం ప్రజాస్వామ్యం రక్షించబడు అని ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట , అనంత రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఇన్చార్జి శేఖర్ గౌడ్, గ్రామ నాయకులు చంద్రమౌళి, వార్డ్ మెంబర్ తొలా మల్లయ్య, కృష్ణయ్య,గోరటి శంకర్, సమక్షంలో పార్టీలో చేరిన లక్ష్మణ్,నక్క వెంకట్ నారి, దొడ్ల తిరుపతయ్య,శ్రీను,పటేల్ అంజి, చిన్న ఆంజనేయులు, సత్యం, గంధం మహేష్, సాయిబాబు, మధమయ్య, దొడ్ల లింగమయ, దొడ్ల పొడుగు శ్రీను,తూముల శివ,ఆలూరి బల్చేంద్రి తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

## షాట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

**- రూ. 2లక్షల ఆస్తి నష్టం.**
**- కట్టుబట్టలతో రోడ్డున పడ్డ వృద్ధురాలు**



**తరంగాలు-మల్హర్ రావు**

షాట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు ఎడ్ల లక్ష్మీ నర్సమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమై రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని నాచారం గ్రామపంచాయతీ పరిధిలోగల మల్లయ్య పల్లిలో ఆదివారం చోటుచేసుకుంది.గ్రామస్తులు, బాధితురాలు పూర్తి కథనం ప్రకారం లక్ష్మీ నర్సమ్మ ఇంటి ప్రక్కన త్రిపేస్ కరెంట్ లైన్ ప్రమాదకరం ఉంది.కరెంట్ తిగలకు తాకేలా చెట్లు ఉన్నాయి.ఇందుకు తోడుగా ఆదివారం సాయంత్రం గాలి దుమారం రావడంతో చెట్ల కొమ్మలు తిగలకు తగిలి షాట్ సర్క్యూట్ యి నిప్పులు పూరిల్లుపై పడి మంటలు చెలరేగి పురిల్లు బుగ్గిపాలైయింది.ఈ అగ్ని ప్రమాదంలో రూ.28 వెలు నగదు, తులంనర బంగారు ఆభరణాలు, రెండు క్వింటాళ్ల బియ్యంతోపాటు నిత్యావసర వస్తువులు,సర్వం కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడి, దాదాపు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు కన్నీరుమున్నీరైయింది. ప్రమాదం విషయం తెలుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నూరి అశోక్,దొగ్గేల సంపత్,ఎడ్ల భాస్కర్ తదితరులు గ్రామపంచాయతీ వాటర్ ట్యాటర్ ద్వారా మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.కానీ అప్పటికే పూరిల్లు అగ్ని ఆహుతికి పూర్తిగా బుగ్గియింది. ఆర్థికంగా బాధితురాలును ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**తరంగాలు--నల్గొండ కలెక్టరేట్**

నల్గొండ పట్టణ సమీపంలోని అని శెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దాసరి చందన ఆదివారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు కు ఏర్పాటు చేసే టేబుళ్ల బ్యారీకేడింగ్, ఏజెంట్లు బ్యారేడింగ్, భద్రత, తదితరాలను పరిశీలించారు. అంతేకాక ఓట్ల లెక్కింపుకు రెండు రోజుల ముందు నుండి కేంద్ర ఎన్నికల సంఘం పరి శీలకులు, రిటర్నింగ్ అధికారితో పాటు, సహాయ రిటర్నింగ్ అధికారులు అందరూ అక్కడే బస చేసేందుకు వసతి చూడాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, నల్గొండ ఆర్డీవో రవికుమార్,పంచాయతీ రాజ్ ఈ ఈ భూమన్న, తదితరులు ఉన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో నర్సుల దినోత్సవ సంబరాలు




**తరంగాలు- ఆర్మూర్**

ఇంటర్నేషనల్ నర్సింగ్ డే సందర్భంగా గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం నర్సుల దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించినారు. ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్ నర్సుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపినారు. కాంపౌడర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నర్సింగ్ సిబ్బంది సీనియర్ స్టాఫ్ హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్ అందరిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ మౌనిక మాట్లాడుతూ నర్సింగ్ సేవ ఎంతో గొప్పదని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్స్ అసోసియేషన్ సభ్యులు చందన హాస్పిటల్ గణేష్, ఆశ హాస్పిటల్ అజయ్ , సచిన్, కిరణ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారు మబ్బులు.. రైతుల గుండెల్లో గుబులు..



**తరంగాలు-మల్హర్ రావు**

కమ్ముకొస్తున్న కారు మబ్బులతో రైతుల గుండెల్లో గుబులు వస్తుంది.ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో రైతుల ఆశలు నీళ్లయ్యాయి. గత నాలుగు రోజులుగా కమ్ముకొస్తున్న మేఘాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పలు చోట్ల స్వల్పంగా వర్షాలు పడుతుండటంతో రైతులు ధాన్యాన్ని కుప్పలు చేస్తూ కవర్లు కప్పుతూ బిజీబిజీగా ఉన్నారు.ప్రకృతి రైతులను పగబట్టింది. అకాల వర్షాలతో రైతుల్లో ఆందోళన తీవ్రమై ది. విక్రయించదానికి కల్లాల్లోకి తీసుకొచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం బస్తాలు నింపి కాంటా పెట్టడానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షంతో తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కొత లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి భరోసా ఇవ్వాలని రైతు సంఘం నాయకుడు అక్కల బాపు యాదవ్ కోరుతున్నారు. ఆకాలంగా కురిసిన వర్షాలకు తాడిచెర్ల, మల్లారం,రుద్రారం గ్రామాల్లో రైతులు విక్రయించడానికి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం రాసులు తడిసి ముద్దయ్యాయి.

# ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం

**- ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**

**తరంగాలు- మల్హర్ రావు**

అమ్మ ఒడి ప్రేమ స్వర్గం. అమ్మ అనే పిలుపు అమృతం. అమ్మ ఇస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం కాటారం కన్వీనర్ చింతలల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు జీవితం. అమ్మకు తన బిడ్డ సర్వస్వం. అమ్మ రక్తాన్ని మాంసపు ముద్దగా చేసి అమ్మ ఊపిరిని ప్రాణం పోసి అమ్మ కడుపులో, నవ మాసాలు మోసి బిడ్డకు ఇస్తుంది కొత్త ప్రపంచం. ఆమె నడయాడిన ఇల్లు ఒక బృందావనం. ఆమె చిరునవ్వులు కలిగించు హృదయానందనం. ఆమె చనుబాలతో పంచిన ధైర్యమే ప్రేమఎప్పటికీ తీర్చలేని రుణం. ఆమె పెట్టిన గోరుముద్ద మనకి అమృత సమానం. ఆమె పలుకులు దాటించు దుఃఖ సాగరం. ఆమె అర్ధనాదం తెచ్చి పెట్లు లోక వినాశనం. ఆమె సహనం నశిస్తే లికించు మరణ శాసనం.సృష్టిలో తీయనైన పదము అమ్మ. అమ్మ ను మించిన దైవం లేదు. అమ్మ రుణం తీర్చలేనిది. ప్రతీ ఏటా మే 13అంతర్జాతీయ మాతృ దినత్సవం ను జరుపుకుంటారన్నారు, మాతృ దేవత



మీద భక్తిని ప్రకటిస్తూ మాతృ దినోత్సవంను ఈ రోజున జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. మదర్స్ డే కి పెరిగిన ఆదరణ వల్ల ఇంటర్నేషనల్ మదర్స్ డే సంస్థ ఏర్పాటు సృష్టిలో ప్రతి మనిషిని నవ మాసాలు మోసి పెంచిన తల్లి ప్రాధాన్యత ఎనలేనది. అమ్మ ఆప్యాయత, మమకారం ,అనురాగం వెలకట్టలేనిది. అనురాగమూర్తి అమ్మ. అమ్మ మంచితనం ఎంత చెప్పినా తక్కువే. కనిపించని దైవం కన్నా కనిపించే దైవం అయిన అమ్మ రుణం తీర్చుకోలేనిది. అమ్మ మాట ఎంతో మధురము. పిలుపు ఎంతో సులభము. ఇటీవల కాలంలో అనేకమంది కుమారులు, కుమార్తెలు తమ తల్లుల పట్ల వివక్షత చూపిస్తూ దూరం పెడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో నైతే తల్లులకు కుమారులు సరైన సేవ చేయకుండా వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. మే 12న అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా అందుకే మదర్స్ డే అంటారని వివరించారు

# గ్రామ పంచాయితీలకు కార్యదర్శులు పెట్టుబడి..!

**- జేబులో నుంచి ఖర్చులు పెడుతున్న వైనం**
**- మరమ్మతులు, నిర్వహణ ఖర్చుల కోసం ఇక్కట్లు**
**- రికవరీ చేసుకోవడం ఎలా? అని దిగాలు**

**తరంగాలు--- పెద్దవంగర**

రాష్ట్రంలో ఒకవైపు ఎన్నికల హడావిడి, మరోవైపు అధికారులు ఎన్నికల విధుల్లో బిజీ గా ఉండడంతో గ్రామ పంచాయతీల నిర్వహణను పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. దీనికి తోడు జీపీ ఖజానా సైతం ఖాళీ కావడంతో, గ్రామ పంచాయతీల నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి వేలాది రూపాయలు పెట్టుబడి పెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి 31 న పాలకవర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. వారిలో చాలామంది గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదని బహిరంగంగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా నిధులు లేమి వల్ల మల్టీపర్పస్ వర్కర్లు సైతం నెలలు తరబడి వేతనాలు రాకపోవడంతో పస్తులుంటూ, పనులు ఎలా చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది.



చేసేదేమీలేక పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు.

**జీపీ నిర్వహణ కోసం కార్యదర్శులు పెట్టుబడి:**

సుమారు గత రెండేళ్లుగా నిధులు లేమితో ఆయా గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి జాప్యం వాటిల్లుతుంది. గ్రామ సమస్యలు పరిష్కారమయ్యేదేలా అంటూ సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు వంటి ఖర్చుల కోసం పంచాయతీ కార్యదర్శులు స్వంతంగా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 2 నుంచి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. వీరికే గ్రామ పరిపాలన, పర్యవేక్షణ బాధ్యతలను సైతం అప్పగించింది. అంతేగాక కార్యదర్శి తో కలిసి చెక్ పవర్ కూడా ఇచ్చారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు సరిపడా రావడం లేదు. జనరల్ ఫండ్స్ తో పాటు మిగతా చాలీచాలని నిధులతో పల్లెల్లో పాలన నెట్టుకు రావడం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో తాము పెట్టిన పెట్టుబడి ఎప్పుడూ, ఎలా తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు దిగాలు చెందుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**తరంగాలు-మల్హర్ రావు**

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పలు గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు, వలసలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని అద్వాలపల్లి, పెద్దతూ డ్ల గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొ%శీ%డయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కు వెంకట స్వామి, యూత్ నాయకుడు మండల రాహుల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, సుధాకర్ రావు, నర్సింగరావు, మహేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**-పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీఫింగ్**

**తరంగాలు-కరీంనగర్**

కరీంనగర్ లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిరిసిల్ల బైపాస్ రోడ్డు లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేయబడిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆదివారం నాడు సందర్శించారు.అక్కడ ఎన్నికల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల రోజు నిర్వహించు విధుల గురించి కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రిని మరియు ఈవీఎంలను స్వీకరించిన తరువాత వాటికి భద్రతగా వారితో పాటు , కేటాయించబడిన పోలింగ్ లొకేషన్ , కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని సూచించారు. పోలింగ్ సమయం ఉదయం



7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్ణయించబడినప్పటికీ పోలింగ్ రోజున ఉదయం 06 గంటలకే విధులకు హాజరై సంసింద్దంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఓటర్లను క్యూ పద్దతిలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే మహిళలు , వృద్ధులతోపాటు అన్ని వర్గాల ప్రజలతో సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి వాటిని నివారించేందుకు రూట్ ఆఫీసర్ , స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని ఆయా అధికారుల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని , సమస్యలు తలెత్తితే వెంటనే వారికి తెలపాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు.

## బూతు ఏజెంట్లకు దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్..


**తరంగాలు-వేములవాడ**



పార్లమెంట్ ఎన్నికలకు సోమవారం పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో వేములవాడ పట్టణ బూతు లెవెల్ ఏజెంట్లకు ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు..ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓట్లను అభ్యర్థించిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నేడు జరిగే పోలింగ్ కేంద్రాల్లో బూతు లెవెల్ ఏజెంట్లు తగు జాగ్రత్తలు తీసుకుంటూ,ఓటర్ లిస్టులో పేర్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గెలుపులో ప్రతి ఓటు కీలకమని ఒక్క ఓటు కూడా వృధా కాకుండా చూసుకోవాలన్నారు.

**ప్రభుత్వ విప్ ఆదితో కలిసి బైక్ రైడ్ చేసిన మంత్రి పొన్నం..**

వేములవాడ తిప్పాపుర్ బస్ స్టాప్ నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు వేములవాడ విధుల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి బైక్ రైడ్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, స్వయంగా బైక్ నడుపుతూ వేములవాడ ప్రజలను ఆకర్షించాడు. మంత్రి పొన్నం ప్రభాకర్ నడుపుతున్న బైక్ వెనకాల కూర్చొని ప్రజలకు అభివాదం చేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. అనంతరం ఓ హెూటల్ చాయ్ తాగుతూ ముచ్చటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది..






తరంగాలు
Tharangalu Daily News Paper

# అందమైన ఆర్ట్.. పై జాన్వీకపూర్


తెలుగు, తమిళం, హిందీతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది జాన్వీకపూర్ . సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ తన అప్‌కమింగ్ సినిమా మిస్టర్ అండ్ మిసెస్ మహి విడుదల కోసం ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తోంది. ఈ చిత్రం మే 31న విడుదల కానుంది. కిరణ్‌రావు డైరెక్ట్ చేసిన చిత్రాన్ని వీక్షించింది జాన్వీకపూర్. ఆఈ సినిమా గురించి స్పందిస్తూ.. సినిమాలో లీడ్ రోల్స్ పోషించిన యాక్టర్ల అసాధారణమైన నటనపై ప్రశంసలు కురిపించింది. ఇంత అందమైన కళాఖండాన్ని రూపొందించినందుకు హ్యాట్సాఫ్.. అంటూ డైరెక్టర్ కిరణ్ రావుకు అభినందనలు. ప్రత్యేక పర్‌ఫార్మెన్స్‌తో చాలా ప్రత్యేకమైన చిత్రం. గుండెలకు హత్తుకునేలా ఉంది.. అని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశాన్ని పోస్ట్ చేసింది ఈ చిత్రం సెప్టెంబర్ 8న 48వ టొరంటో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో స్క్రీనింగ్ అయింది. 2024 మార్చి 1న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన తర్వాత ప్రేక్షకులను అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకోవడంలో విజయవంతమైంది. చాలా మంది తెలుగు ప్రేక్షకులు ఈ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ పెట్టాలని కోరుతుండటం విశేషం.రి ఈ మూవీని అమీర్‌ఖాన్ ప్రొడక్షన్స్, బ్యానర్లపై కిరణ్‌రావ్, జ్యోతిదేవ్ పాండే, అమీర్ ఖాన్ సంయుక్తంగా నిర్మించారు. నిటాన్షి గోయెల్, స్పర్ష్ శ్రీవాత్సవ్, ప్రతిభ రత్న, అభయ్ దూబే, ఛాయ కదం, రవికిషన్ ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు.



# డబుల్ ఇస్మార్ట్' నుంచి క్రేజీ అప్‌డేట్.. టీజర్ డేట్ వచ్చేసింది

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో డబుల్ ఇస్మార్ట్ ఒకటి. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఈ సినిమా వస్తుండగా.. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. పూరీ ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని టాక్. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి టీజర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. మే 15న రామ్ పోతినేని బర్త్‌డే.. ఈ సందర్భంగా డబుల్ ఇస్మార్ట్ నుంచి టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.






# కృతి చీరకట్టు అందాలకు ఎవరైనా పడిపోవాల్సిందే.

సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన వన్ నేనొక్కడినే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ కృతి సనన్. కానీ ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. బై టౌన్ లో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ స్టార్ డమ్ అందుకుంది. ఇక చాలా కాలం తరువాత ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. అందులో సీత పాత్రలో అద్భుతమైన నటనతో మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నా ఈ బ్యూటీ గురించి నిత్యం ఏదోక వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంటుంది. 1990 ఢిల్లీలో ఓ పంజాబ్ హిందూ కుటుంబంలో పుట్టి పెరిగింది వయ్యారి భామ కృతి సనాన్.. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లోనే తన స్కూలింగ్ కంప్లీట్ చేసింది ఈ అందాల భామ 2021లో ఆమె డిజైనర్ మనీష్ మల్హోత్రా బ్రైడల్ కలెక్షన్ నూరానియత్ బ్రాండ్ కోసం మోడల్ గా చేసింది ఈ అందాల ముద్దుగుమ్మ.. హీరోయిన్ గా ఇండస్ట్రీ వైపు అడుగులు వేసింది. సోషల్ మీడియాలో కృతి సనన్ ఫాలోయింగ్ మాములుగా లేదు.. ఈమె ఫాలోయింగ్ నెట్టింట సపరేట్ ఫ్యాన్ పేజెస్ ఉన్నాయి.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన శారీ ఫొటోస్ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.



# యాక్షన్ సీక్వెన్స్ కోసం భారీ సెట్..

## రిఫిలిం సిటీలో 'మిస్టర్ బచ్చన్'

టాలీవుడ్ కథానాయకుడు రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరెట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ నేపథ్యంలో సాగే సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. మరోవైపు మిస్టర్ బచ్చన్‌ను జులైలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనిపై చిత్రయూనిట్ నుంచి ప్రకటన వెలుబడాల్సి ఉంది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రానికి కెమెరా: ఆయనంక బోస్, సంగీతం: మిక్కీ జే మేయర్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, సమర్పణ: పనోరమా స్టూడియోస్, టీ-సిరీస్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, రచన-దర్శకత్వం: హరీశ్ శంకర్.

# ఓటీటీలోకి రాబోతున్న విక్కీ కౌశల్ 'జర హట్కే జర బచ్కే'

12బాలీవుడ్ నటులు విక్కీ కౌశల్, సారా అలీఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జర హట్కే జర బచ్కే' . ఫ్యామిలీ డ్రామాగా వచ్చిన ఈ సినిమాను లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్‌తో కలిసి మ్యాడాక్ ఫిలింస్ నిర్మించింది. గతేడాది జూన్ 02న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకుంది. కేవలం రూ.40కోట్లతో నిర్మించిన ఈ చిత్రం రూ.115 కోట్లు వసూళ్లను రాబట్టింది. కొత్తగా పెళ్ళైన దంపతులు వైవాహిక జీవితం కోసం కుటుంబం నుంచి విడిపోయేందుకు చేసే ప్రయత్నాలే ఈ సినిమా కథ. అయితే ఈ సినిమా విడుదలై 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ప్రేక్షకులు ఎప్పుడు ఈ సినిమా చూద్దామన్నా నిరాశే ఎదురయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమా ఈ సినిమాను మే 17 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను హిందీలోనే కాకుండా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జియో సినిమా ప్రకటించింది



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**